ఈనాడు

ఎన్ఆర్ఐ

# తోట-కూర ప్రసాద్ నివా-సంలో దసరా వేడు-క-లకు హాజ-రైన తులసీ గబ్బార్డ్



దల్లాస్: తులసీ గబ్బార్డ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న తోటకూర ప్రసాద్ తదితరులు

హైద-రా-బాద్: అమె-రి-కా-లోని హవాయి రాష్ట్రం రెండో డిస్ట్రిక్ట్ నుంచి డెమొ-క్రా-టిక్ పార్టీ తర-పున ప్రతి-ని-ధుల సభకు ప్రాతి-నిధ్యం వహి-స్తున్న తులసీ గబ్బార్డ్.... డాలస్ నగ-రంలో ప్రవాస భారతీయ నాయ-కుడు డాక్టర్ తోట-కూర ప్రసాద్ నివా-సంలో ఏర్పాటు చేసిన దసరా వేడు-క-లకు ఆత్మీయ అతి-ధిగా హాజ-ర-య్యారు. ఈ సంద-ర్భంగా తులసీ గబ్బార్డ్ మాట్లా-డుతూ... తొలి-సారిగా యూఎస్ కాంగ్రె-స్‌కు పోటీ చేసి-న-ప్పుడు తోట-కూర ప్రసాద్ తనను మొట్ట-మొ-దటి సారి డల్లాస్‌కు ఆహ్వా-నించి టెక్సా-స్‌లో ప్రవాస భారతీయులకు పరి-చయం చేసి, తన ఎన్ని-కల ప్రచార ఖర్చుల నిమిత్తం విరా-ళాలు సేక-రించి తనను బల-ప-ర-చటం ఎన్న-టికి మర-చి-పో-లే-న-న్నారు. ప్రవాస భార-తీ-యుల సమ-స్యల పరి-ష్కారం లోనూ, ముఖ్యంగా ఇటీవల అమె-రి-కాలోని డల్లా-స్‌లో అతి-పెద్ద మహా-త్మా-గాంధీ విగ్ర-హాన్ని ఏర్పాటు చేయ-డంలో ప్రసాద్ చూపిన చొరవ అభి-నం-ద-నీ-య-మ-న్నారు. తులసీ గబ్బా-ర్డ్‌ను తోట-కూర ప్రసాద్ కుటుంబ సభ్యులు, వేడు-క-లకు హాజ-రైన ప్రవాస భార-తీ-యులు ఆత్మీ-యంగా సన్మా-నిం-చారు. అనం-తరం మహా-త్మా-గాంధీ స్మారక స్థలి వద్దకు చేరు-కుని గాంధీ విగ్ర-హా-నికి తులసీ గబ్బార్డ్ నివా-ళు-ల-ర్పిం-చారు. కార్య-క్ర-మంలో రావు కల్వల, మురళీ వెన్నం, చల-పతి కొండ్రు-కుంట, వెంకట్ పొత్తూరు, రమేష్, కల్పనా భాటియా, అరుణ్ అగ-ర్వాల్, పంకజ్, రిటూ ఖండూరి, ఉమా-య-ల-మంచి, తారా-కు-మార్ రెడ్డి, రామ-సూ-ర్యా-రెడ్డి, సత్ గుప్త, సి.ఆర్.రావు, రమేష్ గాది-రాజు, గ్రీన్, సురేష్ వులు-వల, సాయి సతీష్, ప్రశాంతి, స్వరూప, అమృత్, బాలు తది-త-రులు పాల్గొ-న్నారు.









Mahatma Gandhi